పత్రికా ప్రకటన

**తేది: 25.02.2020**

**అమరావతి**

# సిఎస్ అధ్యక్షతన ఆహారశుద్ధి రంగ రాష్ట్రస్థాయి ఎంపవర్డ్ కమిటీ సమావేశం

అమరావతి,25 ఫిబ్రవరి: రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగానికి సంబంధించి వివిధ పరిశ్రమలు ఏర్పాటుకై ఏర్పాటైన రాష్ట్ర స్థాయి ఎంపవర్డ్ కమిటీ సమావేశం మంగళవారం అమరావతి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన 21 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. వాటిలో ముఖ్యంగా 14 నూతన ఆహారశుద్ధి యూనిట్లు, 2 ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీలు,4 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల టెక్నాలజీ అప్ గ్రడేషన్, మోడరనైజేషన్, విస్తరణ,1 మెగా ఫుడ్ పార్కు ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై చర్చించి అవసరమైన వాటికి ఆమోదం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, ఉద్యానవన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి మధుసూదనరెడ్డి, ఆహారశుద్ధి సంస్థ సిఇఓ ఎల్.శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గమనిక : పత్రికా ప్రకటనకు సంబంధించిన ఫోటోలు జతచేయడమైనది**

**జారీచేసిన వారు: ప్రచార విభాగం, సమాచార పౌర సంబంధాల శాఖ- వెలగపూడి సచివాలయం**

...............